ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 14.01.2026 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వచ్చే ఉగాది నాటికి వెయ్యి పడకలతో నిర్మించిన సనత్ నగర్ టిమ్స్ అందుబాటులోకి వస్తుందని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్ తెలిపారు.
2. ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించిందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
3. పర్యాటక ప్రాంతాలలో పర్యాటకుల సందర్శనలతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.
4. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా భోగి పండుగ జరుపుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు తెలుగులో శుభాకాంక్షలు తెలియజేశారు.

---------------------------

**దామోదర**

వచ్చే ఉగాది పర్వదినం నాటికి హైదరాబాద్ లోని సనత్‌నగర్ లో వెయ్యి పడకలతో నిర్మించిన టిమ్స్ ఆసుపత్రికి ప్రారంభిస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. నిన్న సాయంత్రం ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. భవన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని చెప్పారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్, ఇతర పరికరాల ఏర్పాటు కూడా చివరి దశలో ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. ఈ ఆసుపత్రిలో అన్నిరకాల

వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రధానంగా గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా సనత్‌నగర్ టిమ్స్ ఉంటుందన్నారు. అత్యాధునిక ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్ కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నామని మంత్రి రాజనర్సింహ చెప్పారు.

డెస్క్

---------------------------

**కొనుగోళ్లు**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 71 లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లు జరిగాయని పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. గతంలో రికార్డును అధిగమించి రాష్ట్రం సరికొత్త రికార్డును సృష్టించిందనీ, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ ఘనత సాధించలేదని వివరించారు. ఈ కొనుగోళ్లతో సుమారు 14 లక్షల మంది రైతులు లబ్ధి పొందారని, వారికి కనీస మద్దతు ధరగా 16వేల 606 కోట్ల రూపాయలతో పాటు బోనస్ రూపంలో 1425 కోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు.

డెస్క్

-------------------------

**పతంగులు**

రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల సందర్శన వల్ల పేదలు, కళాకారులు, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో అంతర్జాతీయ కైట్స్ ఫెస్టివల్‌ను, మిఠాయిల ఉత్సవాలను మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి జూపల్లి క్రుష్ణారావు నిన్న రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విదేశీ కైట్ ప్లయర్లు వినియోగిస్తున్న వివిధ ఆకారాలు, రంగుల పతంగుల తయారీలో నగర యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈసారి పతంగులు, మిఠాయిలతోపాటు హాట్ ఎయిర్

బెలూన్లు, డ్రోన్ల ఉత్సవాలను సైతం నిర్వహిస్తున్నామన్నారు. గచ్చిబౌలిలో డ్రోన్ల ఉత్సవంలో భాగంగా తొలిసారిగా ఆకాశంలోనే డ్రోన్ల ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

**బైట్ - జూపల్లి**

రవాణా మంత్రి పొన్నం మాట్లాడుతూ... మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రజలందరికి మెట్రో అందుబాటులో ఉన్నందున ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

**జీఎస్**

-------------------------------------

**దావోస్**

దావోస్‌లో ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు జరిగే 'ప్రపంచ ఆర్థిక సదస్సు-2026' లో 'తెలంగాణ రైజింగ్-2047'పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. పలు కంపెనీల సీఈవోలు, ప్రతినిధులు పాల్గొనే ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ పై రాష్ట్ర దార్శనికతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరిస్తారు. ఈ సమావేశానికి కావాల్సిన ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**డెస్క్**

-----------------------------------

**భట్టి విక్రమార్క**

ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వరద నీటి ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతిపాదించిన పనులకు 140 కోట్ల రూపాయలు ఈ రోజు మంజూరైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

**PTC, khammam**

**-------------------------------**

**బండి సంజయ్**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ-జీ రామ్ జీ'' పథకం అద్భుతం అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. గ్రామంలో ఇకపై ప్రతి ఒక్కరికీ 125 రోజుల పని కల్పించబోతున్నామన్నారు. నిర్ణీత వ్యవధిలో పని కల్పించకపోతే వడ్డీతో సహా ఉపాధి భత్యం చెల్లించాల్సిందే అని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా ఈ ఏడాది 17 వేల కోట్ల రూపాయలు అదనంగా కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి కూడా సుమారు 340 కోట్ల రూపాయలు కేంద్రం అందిస్తుందన్నారు.

**పీటీసీ – కరీంనగర్**

-----------------------------------

**డీకే అరుణ**

దేశంలో పేదల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ వెల్లడించారు. ఈ రోజు నిర్వహించిన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ ముఖ్యఅతిథిగా కోటిన్నర రూపాయల విలువైన 986 ఉపకరణాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రం పనిచేస్తుందని తెలిపారు.. 2047 వరకు దేశాన్ని ఆర్థిక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తోందని వెల్లడించారు.

**<u>బైట్ కే అరుణ</u>**

**పీటీసీ – మహబూబ్ నగర్**

------------------------------

**ప్రధాని సంక్రాంతి**

దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ దేశవ్యాప్తంగా ఆనందం, ఐక్యత, సంప్రదాయాల ప్రతీకగా నిలుస్తుందని ఆయన

పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా రైతుల కష్టాన్ని, వారి శ్రమను గౌరవించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి తెలుగులో విడుదల చేసిన ప్రకటనలో అన్నారు.

**జీఎస్**

----------------------------

**విషెస్**

భోగి, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా పలువురు ప్రముఖులు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కూడా భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

**జీఎస్**

----------------------------

**భోగి**

రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు భోగి పండుగ జరుపుకుంటున్నారు. మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా తొలిరోజున భోగి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈరోజు భోగి సందర్భంగా తెల్లవారు జామునుంచే ఊరూ, వాడా ఎక్కడ చూసినా భోగి మంటలు కనిపించాయి. ముఖ్యంగా పట్టణాల్లో ఉండే జనం సెలవులతో సొంతూళ్లకు వెళ్లడంతో పల్లెల్లో సంక్రాంతి పర్వదినం శోభ కనిపిస్తోంది

**జీఎస్**

----------------------------

**భోగి - పండుగ**

మంచిర్యాల జిల్లాలో భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా కూడా భోగి వేడుకలు ప్రజలు జరుపుకున్నారు. అలాగే మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కూడా వేకువ జామునుంచే బోగి మంటలు వేసుకున్నారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ జిల్లా వాసి**

నల్లగొండ, జనగామ, రాజన్న సిరిసిల్ల తదితర జిల్లాల్లో కూడా జనం భోగి మంటలు వేసుకుని సంక్రాంతికి స్వాగతం పలికారు.

**పీటీసీ – మంచిర్యాల, ఆసిఫాబాద్, మహబూబాబాద్, నల్లగొండ, జనగామ**

---------------------------------

**కేంద్ర నిధులు**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి పాలకవర్గాలు ఏర్పాటైనందున రాష్ట్రానికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు 2వేల 500 కోట్ల విడుదలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇందులో వెయ్యి కోట్ల రూపాయలను ఈ నెలాఖరులోపు.. 1500 కోట్ల రూపాయలను వచ్చే నెలలో విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది.

**జీఎస్**

------------------------

**సీఈవో**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో ఎన్నికల అధికారుల బృందం యూరప్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా నిన్న యూరోపియన్ పార్లమెంట్ డైరెక్టర్ జనరల్ ఫర్ కమ్యూనికేషన్ క్రిస్టియన్ మాంగోల్డ్‌తో మన రాష్ట్ర ఎన్నికల బృందం సమావేశమైంది. ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారం, సామాజిక మాధ్యమం ఆధారిత దుష్ప్రచారంపై ఈ సందర్భంగా చర్చించారు. ఈయూ ఎన్నికల వ్యవస్థ నిర్మాణం, ప్రజలతో కమ్యూనికేషన్

నిర్వహించే విధానం, ఫేక్ న్యూస్ వ్యాప్తిని నియంత్రించేందుకు అక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న సాంకేతిక, విధానపరమైన చర్యలను మాంగోల్డ్ వివరించారు.

**డెస్క్**

----------------------------